www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | గురువారం 3, సెప్టెంబర్, 2026

# అంతేలేదు ఆ దోపిడికి






2 లో..

- భారీగా విస్తరించిన ఎమ్మెల్యే సీసీ అవినీతి వెంకటాపురం వాజేడు ప్రాంతాల్లోనూ బాధితులు
- తలలు పట్టుకున్న మధ్యవర్తులు
- ఆస్తులు అమ్ముకొని పరువు కాపాడుకునే ప్రయత్నం
- సీసీ ని నమ్మి మోసపోయిన కాంగ్రెస్ పార్టీ
- పైసలు వసూళ్లు చేసిన పాపానికి ప్రజల్లో చులకనయ్యారు
- ఎమ్మెల్యే మౌనం పై అనుమానాలు

భద్రాచలం ఎమ్మెల్యే సీసీ ఉద్యోగాల పేరిట చేసిన మోసం నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించింది ఎమ్మెల్యే పేరు అడ్డం పెట్టుకుని ఎక్కడపడితే అక్కడ నిరుద్యోగుల నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఈ తతంగానికి మధ్యవర్తులుగా ఉన్నవారు తలలు పట్టుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా భారీ మోసానికి తెరలేపిన సిసి మారుమూలులుగా ఉన్న వెంకటాపురం వాజేడు మండలాల్లో సైతం తన చేతివాటాన్ని ప్రదర్శించారు. ఆయా ప్రాంతాల్లో కొందరు అధికార పార్టీ నేతలతో తన పన్నాగానికి శ్రీకారం చుట్టిన సిసి అక్కడ కూడా భారీగానే డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సాగిన ఈ వ్యవహారంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ కాంగ్రెస్ నేతలు అంతా బలి పశువుల గా మారారు.

భద్రాద్రి న్యూస్ /స్పెషల్ ఫోకస్

## భద్రాచలంలో బీఆర్ఎస్ భారీ నిరసన



2లో

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై BRS ఛార్జ్‌షీట్ ఆవిష్కరణ

**భద్రాద్రి న్యూస్ హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై దీ=ూ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు, మాజీ మంత్రి హరీష్ రావు గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి గారు పాల్గొన్నారుఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం, పాలనలో లోపాలను ఎండగడుతూ రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా.. ప్రజల పక్షాన BRS నిరంతర పోరాటం!





# అంతేలేదు ఆ దోపిడికి




**మొదటి పేజీ తరువాయి**

మన ఎమ్మెల్యే నే కదా.... నిత్యం ఆయనతో ఉండే సీసీ నే కదా... ఆయన చెపితే ఎమ్మెల్యే చెప్పినట్లేగా.... అనుకున్నారో ఏమో పాపం... భద్రాచలం నియోజకవర్గం లోని అనేకమంది కాంగ్రెస్ నాయకులు సీసీ మాటలు నమ్మి ప్రజల్లో చులకనై పోయారు. ఎమ్మెల్యే పక్కనే ఉంటూ ఆయనకు తెలియకుండా ఏమీ చేయరులే అనే ధీమాతో ఉన్న నాయకులంతా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామనే భావనతో పాటు ఈ వ్యవహారంలో తాము కూడా ఎంతో కొంత చిలక్కొట్టుడు కొట్టొచ్చు అని స్వార్థాన్ని సైతం కనబరిచి సీసీ చెప్పినట్లు నిరుద్యోగ యువత నుండి డబ్బులు వసూలు చేసి ఇచ్చిన సమాచారం. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు భాగస్వాములు కావడం ఆయా ప్రాంతాల్లో తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది రాబోయే రోజుల్లో ఈ నాయకులు ప్రజల్లోకి వెళితే విశ్వసించే పరిస్థితి లేదనేది అర్థమవుతుంది ఉద్యోగాల పేరిట లక్షల్లో వసూలు చేసిన వ్యవహారం ఇప్పుడు నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాసం కావడం అధికార కాంగ్రెస్ పార్టీకి ఓరకంగా నష్టమని చెప్పొచ్చు. నిరుద్యోగులు మోసపోయిన అంశాన్ని పక్కనపెట్టి భద్రాచలం నియోజకవర్గానికి చెందిన కొందరు నాయకులు ఈ అంశాన్ని సమర్థించుకునే దిశగా చేస్తున్న ప్రయత్నాలు సైతం పార్టీ విశ్వసనీయతను ప్రశ్నార్థకంలో పడేసింది. కాక ఎమ్మెల్యే సీసీ వెంకటాపురం వాజేడు మండల సైతం ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడ్డట్టు వెలుగులోకి వస్తుంది అక్కడ కూడా ఆ ప్రాంత నాయకులతో కలిసి వసూళ్లకు శ్రీకారం చుట్టారని చర్చలు సాగుతున్నాయి సీసీ నిర్వాకం బయటపడటంతో ఆయా ప్రాంతాల నాయకులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సిసి మాటలు నమ్మి ఉద్యోగాలు ఇప్పిచేస్తామంటూ పైసలు వసూలు చేసిన కొందరు నేతల పరిస్థితి అగమగుచరంగా మారింది. ఈ దోపిడీ వ్యవహారంలో పరోక్షంగా చిక్కుకున్న ఓ నాయకుడు అవసరమైతే పొలమో ఆస్తో అమ్మి నిరుద్యోగ బాధితులకు సొమ్ము తిరిగి ఇచ్చేయాలనే ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. కాగా తన సీసీ కారణంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపోయిన వ్యవహారంలో ఎమ్మెల్యే వారికి ఇప్పటివరకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. భవిష్యత్తులో ఈ వివాదం ఏ దిశగా పైనుంచి చూడాల్సిందే

# భద్రాచలంలో బీఆర్ఎస్ భారీ నిరసన













**భద్రాచలం, భద్రాద్రి న్యూస్**

భద్రాచలం పట్టణ వీధులు గులాబీ జెండాల రెపరెపలతో హోరెత్తాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, నూరు రోజుల గడువు తీరినా. వెయ్యి రోజులు కావచ్చిన. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 బైకులతో బీఆర్ఎస్ శ్రేణులు, యువత భారీ సంఖ్యలో తరలిరావడంతో పట్టణ ప్రధాన కూడళ్లు నినాదాలతో దద్దరిల్లాయి .అమలుకాని వాగ్దానాలు.. వెక్కిరిస్తున్న గ్యారెంటీలు.ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌ఛార్జ్ మానే రామకృష్ణ, సీనియర్ నాయకుడు సునీల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, నేడు ప్రజలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు.ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకు ఎన్ని గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశారో ప్రభుత్వం ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ భృతి, రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి పథకం నిధులు, పింఛన్ల పెంపు వంటి కీలక హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.కాంగ్రెస్ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి వాస్తవాలు వివరించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ చేపట్టామని నేతలు స్పష్టం చేశారు.సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నిరసనల పర్వం

రాష్ట్రవ్యాప్త కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నట్లు నాయకులు ప్రకటించారు. కాంగ్రెస్ సర్కారు మెడలు వంచి ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని హెచ్చరించారు. మండల, గ్రామ స్థాయిల్లో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన దీక్షలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు.ఈ భారీ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ బైక్ ర్యాలీతో భద్రాచలంలో రాజకీయ వేడి ఒక్కసారిగా రాజుకుంది.

భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 3, సెప్టెంబర్, 2026

## సన్నరకాల వరికి బోనస్ పొందేందుకు రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**చంద్రుగొండ (భద్రాద్రి న్యూస్) ఆగస్టు 30:**

రాష్ట్ర ప్రభుత్వం సన్నరకాల వరికి క్వింటాలుకు రూ. 500/- బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నిర్దేశించిన ఏడు రకాల సన్నరకాల వరిని సాగు చేస్తున్న రైతులకు మాత్రమే ఈ బోనస్ వర్తిస్తుంది. సన్నరకాల వరిని సాగు చేస్తున్న రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన తెలంగాణ రాష్ట్రంలోని అధీకృత విత్తన విక్రయ దుకాణానికి వెళ్లి, తమ పంట వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి. రైతులు తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాలోని అధీకృత డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసినప్పటికీ, సంబంధిత డీలర్ వద్ద తమ వివరాలు సమర్పించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవచ్చు. అదేవిధంగా, ఇతర రాష్ట్రాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తమ విత్తనాల కొనుగోలు బిల్లు జిరాక్స్, పట్టా పాస్‌బుక్ జిరాక్స్ లేదా భూమికి సంబంధించిన ఇతర అందుబాటులో ఉన్న పత్రాలు, విత్తనాలకు సంబంధించిన ట్యాగ్/సీడ్ వివరాల జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు మొబైల్ నంబర్‌ను తమకు సంబంధించిన రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలి.

పట్టా పాస్‌బుక్ లేని రైతులు కూడా తమకు సంబంధించిన రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి క్రింది పత్రాలను సమర్పించాలి:

1. సన్నరకాల వరి విత్తనాల కొనుగోలు బిల్లు జిరాక్స్
2. పట్టా పాస్‌బుక్ జిరాక్స్ (ఉన్నట్లయితే)
3. పట్టా పాస్‌బుక్ లేని రైతులు తమ భూమికి సంబంధించిన అందుబాటులో ఉన్న భూ రికార్డులు/పత్రాల జిరాక్స్
4. ఆధార్ కార్డు జిరాక్స్
5. రైతు మొబైల్ నంబర్

పై వివరాలను సంబంధిత రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలి. సన్నరకాల వరి పంట వివరాలను సెప్టెంబర్ 10వ తేదీలోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500/- బోనస్ వర్తిస్తుంది. కాబట్టి సన్నరకాల వరిని సాగు చేస్తున్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పంట వివరాలను నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని కోరడమైనది.

# ఏడాది గడిచినా అతీగతీ లేదు..!

**ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామన్న కాంట్రాక్టర్ మాటలు ఏమయ్యాయి?**
**పెచ్చులు ఊడుతున్న పాత భవనం.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న పంచాయతీ ఉద్యోగులు**

**వాజేడు సెప్టెంబర్ 2 భద్రాద్రి న్యూస్:**

ఏడ్జర్లపల్లి పంచాయతీ ఆరు నెలల్లోనే నిర్మాణ పనులు పూర్తి చేసి నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచినా పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాత భవనంలోనే పంచాయతీ ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొత్త భవనం నిర్మాణం పూర్తవుతుందనే ఆశతో కాలం గడుస్తున్నా.. ఏడాది దాటినా పనుల్లో ఆశించిన పురోగతి కనిపించకపోవడం పట్ల ఉద్యోగులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పాత భవనం పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. భవనం పైకప్పు, గోడల నుంచి పెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

**హామీ ఆరు నెలలు.. గడిచింది ఏడాది**

నూతన భవన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చినప్పటికీ, నిర్ణీత గడువు దాటి నెలలు గడుస్తున్నా నిర్మాణం పూర్తికాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనుల ఆలస్యానికి కారణాలేమిటో అధికారులు స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ఉద్యోగుల అవస్థలు పట్టించుకునేవారెవరు?**

పాత భవనంలోనే విధులు నిర్వహిస్తున్న పంచాయతీ ఉద్యోగులు వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. పైకప్పు పెచ్చులు ఊడిపడటం, భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, పంచాయతీ ఉద్యోగులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.









## ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరిన చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 2,**

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామానికి చెందిన కొంతమంది చిన్నారులు ఫుడ్ పాయిజన్ కారణంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, వారిని పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం, అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, చింతీరాల రవి కుమార్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, యండి జిందా, చాట్ల రవి, రసమళ్ల రాము, బషీర్, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి వైఎస్సార్‌కు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఘన నివాళి..



**భద్రాచలం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 2,**

భద్రాచలం పాత మార్కెట్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద పేదల పక్షపాతి, సంక్షేమ పథకాల సారథి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. పేదలకు ఉచిత వైద్యం, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర, పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చిరస్మరణీయమని అన్నారు. వైఎస్సార్ అందించిన సంక్షేమ పాలన ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

**జోహార్ వైఎస్సార్! వైఎస్సార్ అమర్ రహే!**

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చింతీరాల రవి కుమార్, చింతాడి చిట్టిబాబు, అడబాల వెంకటేశ్వర్లు, చాట్ల రవి, శీలం రామ్మోహన్ రెడ్డి, రసమళ్ల రాము, బసవరాజు, 15వ వార్డు సభ్యులు సున్నం ఈశ్వరి, 18వ వార్డు సభ్యులు జగ్గా కుమారి, సరిత, బత్తుల సాంబయ్య, గానుగ రమణ, ఆదినారాయణ, జగ్గా పుల్లయ్య, బంధం శ్రీనివాస్, మాధవరావు, ఎస్.ఎస్. రావు, బి.వి.ఆర్.ఆర్. సింగ్, నాయుడు, బషీర్, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

**కొత్తగూడెం అర్బన్ ,సెప్టెంబర్ 2 (భద్రాద్రిన్యూస్ ):**



కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన జబ్బా సాగర్ , జాతోత్ సురేష్ వ్యక్తులపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులకు సంబంధించి కొత్తగూడెం 2వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి రవికుమార్ విచారణ జరిపి, ఇద్దరు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్హెచ్ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

## సింగరేణి విద్యార్థినుల సత్తా.. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పతకాల పంట

**షాట్‌పుట్‌లో వేదశ్రీకి స్వర్ణం.. మెడ్లే రిలేలో మధుప్రియ బృందానికి కాంస్యం**

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సింగరేణి విద్యా సంస్థల అభినందనలు**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్):**

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సింగరేణి కాలరీస్ ఉమెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో ఆగస్టు 26, 27 తేదీల్లో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్, హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ (గ్రా) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2026లో కళాశాల విద్యార్థినులు స్వర్ణ, కాంస్య పతకాలు సాధించారు. జీ-16 షాట్‌పుట్ విభాగంలో సింగరేణి కాలరీస్ ఉమెన్స్ జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ సీఈసీ విద్యార్థిని కుమారి చింతల వేదశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచింది. 16 సంవత్సరాల బాలికల విభాగంలో షాట్‌పుట్‌ను 10.10 మీటర్ల దూరం విసిరి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని స్వర్ణ పతకం సాధించింది. అదేవిధంగా జీ-16 మెడ్లే రిలే విభాగంలో జూనియర్ సీఈసీ విద్యార్థిని కుమారి డి. మధుప్రియ తన బృందంతో కలిసి అద్భుత ప్రదర్శన చేసింది. 3:00.85 సమయంతో రేసును పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించి కాంస్య పతకం సొంతం చేసుకుంది. విద్యార్థినులు సాధించిన ఈ విజయాలు సింగరేణి సంస్థతో పాటు కళాశాలకు గర్వకారణంగా నిలిచాయని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఘనంగా అభినందించిన సింగరేణి విద్యా సంస్థల ప్రతినిధులు విద్యార్థినుల విజయంపై సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)/సెక్రటరీ జి. రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ, కరస్పాండెంట్ పి. కాంతారావు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జె. శ్రీలత, పీఈటీ జి. అరుణశ్రీ విద్యార్థినులు చింతల వేదశ్రీ, డి. మధుప్రియలను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, సింగరేణి సంస్థకు, కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినులు సాధించిన విజయంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు

## సుజ్ఞానపురంలో పోలీసుల మెరుపుదాడి.. గుడుంబా గుట్టు రట్టు!





**తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్.. అక్రమ తయారీ కేంద్రాల ధ్వంసం**

**పత్రాలు లేని వాహనాలు స్వాధీనం.. అక్రమార్కులకు పోలీసుల హెచ్చరిక**

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.. పోలీస్ ఉద్యోగాలపై అవగాహన**

**చర్ల. సెప్టెంబర్ 2. భద్రాద్రి న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని సుజ్ఞానపురం గ్రామంలో పోలీసులు కొరడా ఝుళిపించారు. గ్రామంలో అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు గుడుంబా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం, చర్ల పోలీసుల సంయుక్త బృందాలు గ్రామాన్ని జల్లెడ పట్టాయి

పోలీసుల రాకతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం నెలకొంది. అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్ల పరిసరాలు, రహదారులపై విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు.. అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న కేంద్రాలను గుర్తించారు. అక్కడి సామగ్రిని ధ్వంసం చేసి అక్రమ తయారీకి అడ్డుకట్ట వేశారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను కూడా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాల పత్రాలను పరిశీలించిన అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

### అక్రమ కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన

కార్డన్ అండ్ సెర్చ్ అనంతరం డీఎస్పీ అరుణ్ కుమార్ గ్రామస్థులతో మాట్లాడారు. అక్రమ మద్యం, గుడుంబా తయారీ, విక్రయాలతో పాటు ఎన్‌డీపీఎస్ నేరాలు, సైబర్ నేరాల వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే భయపడకుండా



వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

అక్రమ మద్యం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొంటూ.. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### యువత భవిష్యత్తుపై దృష్టి సారించాలి

పోలీసులు గ్రామంలోని యువతతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

అదేవిధంగా పోలీస్ ఉద్యోగాలపై యువతకు అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణా కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియామక పరీక్షలకు క్రమశిక్షణతో సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతను ప్రోత్సహించారు.

గ్రామంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను మరింత సమర్థంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో దుమ్ముగూడెం ఎస్‌హెచ్‌ఓ రాజు వర్మ, చర్ల ఎస్‌హెచ్‌ఓ వెంకటప్పయ్య, ఎస్ఐలు నర్సిరెడ్డి, కేశవ, శ్యామ్ ప్రసాద్, జగన్మోహన్ చారి, ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్ ఎన్నిక

**చంద్రుగొండ/జూలూరుపాడు(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో జరిగిన గిరిజన విద్యార్థి సంఘం జాతీయ, రాష్ట్ర నూతన కమిటీల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను నాయకులు ఘనంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మూడ్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గిరిజన విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడటంతో పాటు గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు, సరైన భోజనం, వసతి సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వాటి పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. అలాగే గిరిజన విద్యార్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను పూర్తిస్థాయిలో విడుదల చేసేంత వరకు నిరంతరం



పోరాటం చేస్తానని మూడ్ బాలాజీ నాయక్ స్పష్టం చేశారు. గిరిజనులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల విద్యా హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి చేరేలా గిరిజన విద్యార్థి సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు, ధర్నాలు, పోరాట కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు."నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తాను. గిరిజన విద్యార్థులతో పాటు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటాను" అని మూడ్ బాలాజీ నాయక్ అన్నారు. జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తనపై నమ్మకం ఉంచి గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు, సంఘం జాతీయ వ్యవస్థాపకులు డా. ధారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్ బంజారా, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్, అలాగే జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ నాయకులు మరియు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మూడ్ బాలాజీ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, తెలంగాణలో గిరిజన విద్యార్థి సంఘాన్ని మరింత బలోపేతం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డి ఎం అండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ







**క్లోరోక్విన్ మాత్రల అనంతరం విద్యార్థుల్లో దుష్ప్రభావాలు.. 52 మంది ఆసుపత్రిలో చేరిక**

**జమున మృతి.. మిగిలిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్య అధికారులు**

**భద్రాచలం, సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏటపాక మండలం గొన్సగుప్ప గ్రామంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహంలో జ్వర కేసులు నమోదైన నేపథ్యంలో విద్యార్థులకు క్లోరోక్విన్ మాత్రలు అందించిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ భద్రాచలం ఏరియా ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వసతి గృహంలో జ్వర కేసులు నమోదవడంతో మలేరియా నివారణ చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ వైద్య శిబిర సిబ్బంది విద్యార్థులకు క్లోరోక్విన్ మాత్రలు అందించారు. అనంతరం మొత్తం 52 మంది వసతి గృహ విద్యార్థులను భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు.దవారిలో 9 మంది విద్యార్థులకు మాత్రలు తీసుకున్న అనంతరం దుష్ప్రభావాలు, ఆందోళన లక్షణాలు కనిపించినట్లు అధికారులు తెలిపారు. జమున అనే విద్యార్థినిని ఆసుపత్రికి తీసుకురాగానే మృతిచెందిన స్థితిలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మిగిలిన విద్యార్థులను వైద్య బృందం పరీక్షించి అవసరమైన చికిత్స అందిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య అధికారులు వెల్లడించారు.

మలేరియా పరీక్షలపై ప్రత్యేక దృష్టి అనంతరం డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్ ప్రయోగశాల సాంకేతిక నిపుణులు, ఎం పి హెచ్ డబ్ల్యు లు, ఎమ్ టి లు, సూపర్‌వైజర్లు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పర్యవేక్షణ, నివారణ, నిర్వహణపై సమీక్షించారు. ఆర్ డి టి పరీక్షల్లో మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణైన ప్రతి కేసుకు తప్పనిసరిగా బ్లడ్ స్మియర్ నమూనాలు సేకరించి, నిబంధనల ప్రకారం జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రయోగశాలలకు క్రాస్ వెరిఫికేషన్ కోసం పంపాలని సిబ్బందిని ఆదేశించారు.పోషకాహారం, నేత్రదానంపై అవగాహన కల్పించాలి పోషకాహార వారోత్సవాల రెండో రోజు సందర్భంగా సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారం ప్రాధాన్యతను డి ఎం అండ్ హెచ్ ఓ వివరించారు. ప్రజలు అవసరమైన పోషకాలను తగిన మోతాదులో తీసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న నేత్రదాన పక్షోత్సవాలపై కూడా సమీక్ష నిర్వహించారు. నేత్రదానం ప్రాముఖ్యత, దాని ద్వారా చూపును పునరుద్ధరించుకునే అవకాశం, ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు సమాజంలో క్రమం తప్పకుండా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డి ఎం అండ్ హెచ్ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (గిరిజన) డాక్టర్ సైదులు, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీధర్ (భద్రాచలం), జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు, సబ్‌యూనిట్ అధికారులు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సుజ్ఞానపురంలో పోలీసుల మెరుపు దాడులు





**కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.. అక్రమ గుడుంబా తయారీ కేంద్రాల ధ్వంసం**

**పత్రాలు లేని వాహనాలు స్వాధీనం.. అక్రమ కార్యకలాపాలపై గ్రామస్థులకు పోలీసుల అవగాహన**

**భద్రాచలం, సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం, చర్ల పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్తంగా దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో గుర్తించిన అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు. అలాగే సరైన, చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి తదుపరి చట్టపరమైన చర్యల కోసం స్వాధీనం చేసుకున్నారు. అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి ఆపరేషన్ అనంతరం డీఎస్పీ అరుణ్ కుమార్ గ్రామస్థులతో మాట్లాడారు. ఎన్డీపీఎస్ నేరాలు, అక్రమ మద్యం, గుడుంబా తయారీ, విక్రయాలు, సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణానికి సహకరించాలని గ్రామస్థులను కోరారు. యువత పోలీస్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి గ్రామంలోని యువతకు పోలీస్ ఉద్యోగ నియామక అవకాశాలపై కూడా డీఎస్పీ అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణా కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ నియామక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై, మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతను ప్రోత్సహించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో దుమ్ముగూడెం ఎస్‌హెచ్‌ఓ రాజు వర్మ, చర్ల ఎస్‌హెచ్‌ఓ వెంకటప్పయ్య, ఎస్‌ఐలు నర్సిరెడ్డి, కేశవ, శ్యాం ప్రసాద్, జగన్మోహన్ చారితో పాటు రెండు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు అవాస్తవం

**భూగర్భ గనులను ప్రైవేటుపరం చేసే ప్రతిపాదన ఏదీ లేదు**

**శాంతిఖని గనిపై ఈఓఐ ప్రక్రియను ఇప్పటికే విరమించుకున్నాం: సింగరేణి యాజమాన్యం**

**కొత్తగూడెం సింగరేణి , సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్):**

సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎలాంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని తెలిపింది.

ప్రస్తుతం సింగరేణి 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోందని యాజమాన్యం పేర్కొంది. తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రత, పారిశ్రామిక అభివృద్ధికి సంస్థ తన వంతు పాత్ర పోషిస్తోందని వెల్లడించింది.

### నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు

సింగరేణిలోని కొన్ని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంది.

### శాంతిఖని ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనానికే

భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా, నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ప్రతిపాదన రూపొందించినట్లు సింగరేణి యాజమాన్యం వివరించింది.

ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2న ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్) ప్రకటన జారీ చేసి ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించినట్లు తెలిపింది. తొలుత జనవరి 15 వరకు గడువు ఇచ్చినా ఏ సంస్థా ఆసక్తి చూపలేదని, అనంతరం జనవరి 22 వరకు గడువు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చిందని పేర్కొంది. అయితే ఆ సంస్థ కూడా తదుపరి దశలో ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదని వెల్లడించింది.

తగిన స్పందన లభించకపోవడంతో శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను ఇప్పటికే విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది.

### ఉద్యోగుల ఆందోళనకు తావులేదు

శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. భూగర్భ గనులను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ప్రస్తుత ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపింది. వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

# ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ ఆర్టీసీ కార్గో సేవలు




రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్గో నిర్వహణను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తూ 10-15 ఏళ్ల పాటు అధికారికంగా ఒప్పందం కుదిరినట్లు సమాచారం ఇప్పటి వరకు కార్గోలో సేవలందించిన సిబ్బందిని తిరిగి ఆర్టీసీ డ్యూటీల్లోకి తీసుకుంటున్నట్లు సమాచారం 2020లో ప్రారంభించిన ఈ కార్గో సర్వీసులు ఇప్పుడు ప్రైవేట్ పరం కావడంతో, భవిష్యత్తులో చార్జీలు పెంచుతారనే ఆందోళనలో సామాన్యులు

## ప్రజల భద్రతే లక్ష్యంగా... దొంగలపై ఉక్కుపాదం

**వెంకటాపురం పోలీసులు చాకచక్యంగా ఇంటి దొంగతనం కేసును ఛేదించి నిందితుడి అరెస్ట్**

**రూ. 1.52 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం**




**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 2,**

ములుగు జిల్లా,వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వెంకటాపురం శివారులోని ఇండియన్ ఆయిల్ బంక్ సమీపంలో సంకా వేమసుందర్‌కు చెందిన ఇంట్లో 2025 ఏప్రిల్ 13న దొంగతనం జరిగింది. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన పుప్పాల సాయి ప్రకాష్ (41) తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ. 10 వేల నగదును అపహరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 2న ఉదయం నమ్మదగిన సమాచారం అందడంతో వెంకటాపురం బస్‌స్టాండ్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం అతని వద్ద ఉన్న చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 15.500 గ్రాముల బంగారు ఆభరణాలు, విలువ సుమారు రూ. 1,00,750, అలాగే 860.500 గ్రాముల వెండి వస్తువులు, విలువ సుమారు రూ. 51,630 స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 1,52,380గా పోలీసులు తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నేరాల నియంత్రణకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన బంగారం, వెండి, నగదును ఇంట్లో ఉంచకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన వెంకటాపురం ఎస్ఐ కె. తిరుపతి రావు, కానిస్టేబుల్స్ వి. ప్రసాద్, ఎల్. బాల, ఎస్. రామకృష్ణలను వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ అభినందించారు.

## డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**విద్యార్థులు, యువత సైబర్ నేరాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలి: ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి**




**ఖమ్మం, సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్):**

సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సూచించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బుధవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో సైబర్ జాగృతా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్‌పే, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, రుణాలు ఇస్తామని చెప్పి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళు కొత్త పద్ధతులను అనుసరిస్తూ అమాయకుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులుగా నటిస్తూ బాధితులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేస్తే, డబ్బులను రికవరీ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు మోహన్‌బాబు, కరుణాకర్, బాలకృష్ణ, ఉస్మాన్ షరీఫ్, ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం... ప్రజల గొంతు కాగా.. పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం





**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 2**

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి. జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గారి అధ్యర్యంలోజరిగిన బి ఆర్ ఎస్ సమరబేరి కార్యక్రమం లోని కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనపై సమర శంఖం పూరించిన నాయకులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ గారి సూచనల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మను బాబు వెంకటాపురం మండలం బి.ఆర్, ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు గారి అధ్యర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 1000రోజుల అసమర్ధ పాలనపై జరుగుతున్న మహాధర్నా, కార్యక్రమం లో పాలనపై ప్రజా ఉద్యమానికి నాంది! ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ మహా ధర్నాను విజయవంతం చేయటం జరిగింది .

**ప్రజల కోసం... ప్రజల గొంతుకగా... పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం!**

మండల ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటము జరిగింది ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు, మంచర్ల నాగేశ్వరావు. బట్ట నాగేందర్ కొక్కురి సాయికిరణ్ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు వర్క్‌బుక్స్, హ్యాండ్‌బుక్స్ పంపిణీ

**ప్రత్యేకంగా రూపొందించిన వర్క్‌బుక్-1, వర్క్‌బుక్-2 అందజేత - డి.ఇ.ఓ జి. సదానందం**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 2( భద్రాద్రి న్యూస్):-**



ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వర్క్‌బుక్-1, వర్క్‌బుక్-2తో పాటు ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల హ్యాండ్‌బుక్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి జి. సదానందం బుధవారం ఇన్‌స్ట్రక్టర్లకు పంపిణీ చేశారు. ప్రీ-ప్రైమరీ స్థాయిలో చిన్నారులకు బోధనను మరింత సులభతరం చేయడంతో పాటు, వారి వయసుకు అనుగుణంగా విద్యా కార్యకలాపాలను నిర్వహించేందుకు ఈ వర్క్‌బుక్స్, హ్యాండ్‌బుక్స్ ఉపయోగపడనున్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఈ ప్రత్యేక బోధనా సామగ్రిని ఇన్‌స్ట్రక్టర్లు సమర్థవంతంగా వినియోగించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి గాయత్రి దేవి, డైట్ సూపరింటెండెంట్ ప్రసాద్, రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడ నారాయణ సేవలు చిరస్మరణీయం

**దశదిన కర్మలో ఘన నివాళులు - కాంగ్రెస్ నాయకుడిగా, రైతు సేవకుడిగా విశిష్ట సేవలు**

**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్):-**

మేడ నారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్





నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ ముఖ్యఅతిథులుగా హాజరై నారాయణకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ నారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా, నాగులవంచ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు, రైతులకు సేవలందించారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. సీతంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఆళ్ల మణి--పానకాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొత్తపల్లి బసవయ్య, వార్డు సభ్యుడు జయరాజు, ఉపాధ్యక్షుడు నారపోగు మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ యాకోబు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు జాల శ్రీనివాసరావు, కాంపాటి వెంకటేశ్వర్లు, రాగ వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు మేడ వెంకట్రావు, మణికల వెంకటేశ్వర్లు, జక్కుల సీతారాములు, బూర వీరబాబు, బూర వెంకట్రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మేడ నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ప్రార్థించారు.

# రాజకీయాల్లో ఎదుగుతున్న ఆదివాసి యువ నాయకుడిని వేధించడం సరికాదు

**భద్రాద్రి న్యూస్ దుమ్ముగూడెం:**
కాంగ్రెస్ పార్టీ కోసం అనేక ఏళ్లుగా కష్టపడి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న మా ఆదివాసి యువ నాయకుడు తెల్లం హరికృష్ణ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎదగడం పట్ల ఆదివాసి కార్యకర్తలుగా మేము హర్షం వ్యక్తం చేస్తున్నాము.
అయితే, ఒక సాధారణ ఆదివాసి కుటుంబంలో పుట్టి సొంత కృషితో ఎదిగిన వ్యక్తి మండల అధ్యక్షుడు కావడం ఇష్టం లేని కొందరు తెరవెనుక రాజకీయాలు చేస్తూ ఆయన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే పిఏ గా చెప్పుకుంటున్న ఒక వ్యక్తికి లక్ష్మీనగరం గ్రామీణ చెందిన వార్డు సభ్యులు రత్నం ఆరోపాన్ని మేము ఖండిస్తున్నాం . ఈ తాటి రత్నం వెనకాల ఒక గిరిజనేత్రుడు వెనకుండి నడిపిస్తూ ఆ అమౌంట్ నేరుగా పిఏ జమ చేసి చివరికి ఆదివాసి యువ నాయకుడిని బదనం చేయాలని చూస్తున్నారు ఆ గిరిజ నేత్రుడికి దమ్ముంటే నిరూపించాలి అమాయక ఆదివాసి సభ్యురాలిని అడ్డం పెట్టుకొని ఆడుతున్న నాటకంగా కనిపిస్తున్నది మీరు కట్టింది ఒక పిఏ కి కట్టి చివరికి అన్యం పుణ్యం తెలియని ఆదివాసి యువ నాయకున్ని ఇందులో ఇరికించాలని కుట్రలు పన్నుతున్నారు వారి కుట్రాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము ఖబడ్దార్ కుట్రలు పన్నుతున్న వారికి ముఖ్యంగా ఇటీవల మండల కాంగ్రెస్ కమిటీ మరియు గ్రామ కమిటీల ఏర్పాటులో తాను చెప్పిన వారినే పెట్టాలని హుకుం జారీ చేసిన కొంత మంది వ్యక్తి, మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ "అంతా పార్టీ లైన్ లో, పార్టీ నిబంధనల ప్రకారం జరుగుతుంది" అని చెప్పడంతో, తన మాట వినలేదనే అక్కసుతోనే ఈ కుట్రలకు పాల్పడుతున్నాడు.
మండల అధ్యక్షుడి పదవికి కనీస గౌరవం ఇవ్వకుండా, అన్నీ తన కనుసన్నల్లోనే జరగాలని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ, తాను



చెప్పిన పనిని క్షణాల్లో చేయాలని అహంకారంతో వ్యవహరిస్తున్న తీరును మండల అధ్యక్షులు తిరస్కరించడమే ఈ వేధింపులకు కారణం. అధికార పార్టీ అండతో కాంట్రాక్టులు దక్కించుకుని లబ్ధి పొందుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు, మండల అధ్యక్షుడి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించడం సరికాదని హెచ్చరిస్తున్నాము. ఎదుగుతున్న మా ఆదివాసి యువ నాయకుడి ఎదుగుదలను అడ్డుకునే ఇలాంటి కుతంత్రాలను కాంగ్రెస్ పార్టీ ఆదివాసి విభాగం తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి చర్యలు పునరావృతమైతే, మా నాయకుడిపై సాధింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసి నాయకులు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కారం నవీన్ మాజీ సర్పంచ్ కట్టం కృష్ణ తెల్లం భీమరాజు, పోడియం వెంకటరమణ, తునికి జయరావు, వాసం రవికుమార్, కుర్సం మారయ్య, కోడి చంటి, వాగే శ్రీధర్, సవలం భద్రయ్య. పూనెం సురేష్. వాగే భరత్. పూనెం పద్మ కాకా రాజులు తదితర గిరిజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ గుడుంబా తయారీ కేంద్రాల ధ్వంసం







**పత్రాలు లేని వాహనాలు స్వాధీనం**
**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం, చర్ల పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్తంగా దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామంలో తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో గ్రామంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా, వివిధ ప్రాంతాల్లో గుర్తించిన అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు. అలాగే సరైన, చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ గారు గ్రామస్థులతో మాట్లాడి ఎన్డిపిఎస్ నేరాలు, అక్రమ మద్యం,గుడుంబా తయారీ, విక్రయాలు మరియు సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానాస్పదంగా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని యువతకు పోలీస్ ఉద్యోగ నియామక అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణా కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ నియామక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్‌హెచ్‌ఓ రాజు వర్మ, చర్ల ఎస్‌హెచ్‌ఓ వెంకటప్పయ్య, ఎస్‌ఐలు నర్సిరెడ్డి, కేశవ, శ్యాం ప్రసాద్, జగన్మోహన్ చారి, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలే మా ఆదర్శం

**దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పిస్తూ బైక్ ర్యాలీ**
**PACS చైర్మన్ చిడం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ర్యాలీ**
**జై వైఎస్ఆర్ నినాదాలతో హోరెత్తిన వెంకటాపురం ప్రధాన రహదారులు**



**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 2**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని స్మరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్ అభిమానులు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ ఆశయాలే మా ఆదర్శమంటూ చేపట్టిన ఈ ర్యాలీ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమై ప్రధాన రహదారుల మీదుగా సాగింది. వందలాది మంది యువకులు తమ బైకులకు వైఎస్ఆర్ జెండాలు, ఫ్లెక్సీలు కట్టుకొని "జోహార్ వైఎస్ఆర్", "జై వైఎస్ఆర్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో వెంకటాపురం ప్రధాన రహదారులు జై వైఎస్ఆర్ నినాదాలతో హోరెత్తాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు అందించిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, 104 సేవలు, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయని, ఆయన పేదల మనిషిగా చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వైఎస్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ౹ాజూ చైర్మన్ చిడం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మన్యం సునీల్, చిడం శివ, బాలసాని వేణు తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా లు,కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైఎస్ అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.